విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 5, అక్టోబరు 2024 | 8 పేజీలు

మహిళా పోలీస్ వైద్య ఖర్చులకు కలెక్టర్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రాయచోటి : రాజంపేట డివిజన్ సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ. వరలక్ష్మి అక్టోబర్ 1న పింఛను పంపిణీ నిమిత్తం వెళుతుండగా అనుకోకుండా ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఈ విషయాన్ని సుండుపల్లి మండల ఎంపీడీవో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం సదరు మహిళా పోలీసును చికిత్స నిమిత్తం రాయచోటి నందలి సాయి ప్రశాంత్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందించడం జరుగుతోంది. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి స్థానిక సాయి ప్రశాంత్ హాస్పిటల్‌కి వెళ్లి ప్రమాదానికి గురైన మహిళా పోలీస్ వరలక్ష్మిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందుతున్న వైద్య చికిత్స వివరాల గురించి సంబంధిత వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా -2లో

సీపీ బ్రౌన్ గ్రంథాలయ నూతన భవన నిర్మాణాలను..

త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో సుప్రసిద్ధ ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గ్రంథాలయ అదనపు నూతన భవన నిర్మాణాలను ఫిబ్రవరి - 2025 లోపు పూర్తయ్యేలా... త్వరితగతిన పనులను పూర్తి చేయాలని రహదారులు, భవనాల శాఖ, ఆంధ్ర ప్రదేశ్ విద్యా సంక్షేమ అభివృద్ధి సంస్థ ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. సీపీ బ్రౌన్ గ్రంథాలయ బోర్డు సభ్యులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి బ్రౌన్ గ్రంథాలయం, భాష పరిశోధనా కేంద్రం యొక్క అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. గతంలో గ్రంథాలయం అదనపు భవనాల నిర్మాణానికి స్థలం కొనుగోలు చేసినా, నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా, పనులు ప్రారంభించక పోవడం పట్ల జిల్లా కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, పాఠకులు అధిక సంఖ్యలో వచ్చి పఠన ప్రయోజనం పొందేలా "సి.పి. బ్రౌన్ గ్రంథాలయం" మరియు తెలుగు భాషా పరిశోధన కేంద్రం" అని పెద్దగా ప్రాచుర్యంలోకి వచ్చేలా పేర్లు రాయించాలన్నారు. గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో సభ్యత్వం పొందేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పాఠకులకు అందించే ప్రయోజనాల గురించి తెలియ చేయాలన్నారు. భవిష్య అవసరాలను గుర్తించుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సిపి బ్రౌన్ గ్రంథాలయ నూతన భవన నిర్మాణం రించి సాంకేతిక అవసరాలు గుర్చిం చుకుని.. కంప్యూటర్లు, ఇంటర్నెట్, ప్రింటర్లు, జిరాక్స్ మొదలైన అధునాతన వసతి సౌకర్యాలతో గ్రంధాలయాన్ని డిజిటలైజేషన్ చేయలన్నారు. పాఠకులు ప్రశాంతంగా పుస్తక పఠనం చేసుకోవడానికి అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని, పార్కింగ్ సదుపాయాన్ని కూడా కల్పించేలా.. ప్లానింగ్ సిద్ధం చేయాలన్నారు. బ్రౌన్ గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ గ్రంథాలయ ఆవిర్భావం, అంచెలంచలుగా ఎదిగిన తీరును, నూతన భవనాల నిర్మాణ ఆవశ్యకతను గురించి జిల్లా కలెక్టర్ కు క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీరు చంద్రశేఖర్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సంచాలాకులు డా. జి. పార్వతి, ఇన్ ఛార్జి రిజిస్ట్రార్ డా.ఆర్. రాంప్రసాద్ రెడ్డి, ఇంజనీర్లు కల్యాణి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రీయ ఎక్తా పర్వ్ కళా ఉత్సవ్

విశాలాంధ్ర-కడప: శ్రీ కేంద్రీయ విద్యాలయలో క్లస్టర్ లెవెల్ రాష్ట్రీయ ఎక్తా పర్వ్ కళా ఉత్సవ్-2024 ఘనంగా జరిగింది. కడప క్లస్టర్‌లోకి పది కేంద్రీయ విద్యాలయాల విద్యా ర్థులు ఈ ఉత్సవ్‌లో పాల్గొని తమ ప్రతిభను చూపగా, కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భిన్న సంస్కృతులతో విలసిల్లే భారతదేశంలో ఆయా కళల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వాటిని కాపాడుకోవడం కోసం ఇలాంటి కళా ఉత్సవాలు దోహదపడతాయని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అన్నారు. వివిధ ప్రాంతాల్లోని కళా ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో ఏక్తా భారత్ అనే భావనను పెంపొందిస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంఛార్జిగా కడప కేంద్రీయ విద్యాలయ నిర్వహించింది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని పిన్సిపాల్ ముకేష్ మీనా పర్యవేక్షించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆదర్శ్నీ ఆకట్టుకున్నాయి. కడపతో పాటు తిరుపతి, గుంతకల్, గుత్తి, రాజంపేట, వెంకటగిరి కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ఈ కళాఉత్సవ్‌లో పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కడప రిమ్స్ స్పోర్ట్స్ మీట్ లో అదనపు ఎస్పీ.కె ప్రకాశబాబు

విశాలాంధ్ర- కడప: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఉతహాన్ని కల్గిస్తాయని జిల్లా అదనపు ఎస్పీ కె .ప్రకాష్ బాబు అన్నారు. ప్రభుత్వ వైద్య కలశాల (రిమ్స్)ఆవరణంలో శుక్రవారం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముఖ్యాతిధిగా విచ్చిన జిల్లా అదనపు ఎస్పీ కె.ప్రకాష్ బాబు కు రిమ్స్ అధికారులు ,వైద్య విద్యార్థులు గణంగా స్వాగతం పలికారు. కళాశాల భవనం ముందు వైద్య విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించి అందరిని అలరించారు. అనంతరం కలశాల కాన్ఫరెన్స్ హాల్లో వైద్య విద్యార్థులు ,వైద్య అధ్యాపకులు సిబ్బంది తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధనపు ఎస్పీ కె ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి పాఠశాల కు వెళ్లే సమయం నుంచే క్రీడలపై ఆశక్తి ఉండాలన్నారు.తాము జీవితంలో చదువుకొనేటప్పుడు చాలా సమయం క్రీడా మైదానంలోనే -4లో

పేగు బంధం.. తల్లడిల్లుతోంది.!

45 రోజులుగా కొడుకు కోసం గాలింపు - కువైట్ నుంచి వచ్చిన రెండు రోజులకే అదృశ్యం
భార్య, అత్త-మామలపై అనుమానం- చిట్వేలు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

విశాలాంధ్ర-రాజంపేట: నవ మాసాలు మోసిన కొడుకు ఎటు వెళ్ళాడో, అసలు ప్రాణాలతో ఉన్నాడో లేడో కూడా తెలియక ఓ తల్లి తల్లడిల్లుతోంది. రెండు నెలలుగా ఊరు, వాడ గాలిస్తూ కొడుకు ఆచూకీ కోసం ముక్కోటి దేవతలను వేడుకుంటోంది. చివరకు శుక్రవారం రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో తన కుమార్తె రాజేశ్వరితో కలిసి పాత్రికేయులను సంప్రదించి తన వేదనను వినిపిం చింది.వివరాల్లోకి వెళ్ళితే పుల్లంపేట మండలం, వత్తలూరు వడ్డిపల్లెకు చెందిన ఏరుకాల్వ సిద్దయ్య, రాములమ్మకు ఐదుగురు సంతానం. నలుగురు కూతుళ్లలో పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు. అతనికి ఐదేళ్ల క్రితం చిట్వేలి మండలం గాంధీనగర్ వడ్డిపల్లి కు చెందిన రేవతితో వివాహం జరిపించారు. అయితే వివాహం అయినప్పటినుండి కొడుకు, కోడలి మధ్య తరచూ గొడవలు జరిగేవని పాత్రికేయులతో మాట్లాడుతూ వెంకటేశ్వర్లు తల్లి రాములమ్మ తెలియజేశారు. పెళ్లయిన రెండు నెలలకు తన కుమారుడు వెంకటేశ్వర్లు జీవనోపాధి నిమిత్తం కువైట్ కు వెళ్లాడని, వివాహానికి ముందు కోడలు రేవతి కూడా కువైట్ దేశంలోనే ఉండి వచ్చిందని తెలిపారు. కుమారుడు కువైట్ వెళ్లినప్పటి నుండి వారి మధ్య సమస్యలు ఎక్కువ య్యాయని, తరచూ వారి వైవాహిక జీవితంలో గొడవలతోనే సాగుతూ ఈ ఐదేళ్ల కాపురంలో ఇద్దరు సంతానం కలిగారని, వారికి గౌతమి (4), యశ్వంత్ (2) లు పిల్లలు ఉన్నారని తెలిపారు. రెండు నెలల క్రితం కువైట్ నుంచి వచ్చిన తన కుమారుడు వెంకటేశ్వర్లు తిరిగి కువైట్ దేశానికి వెళ్లేందుకు తన కోడలు రేవతి విమాన టికెట్ బుక్ చేసి మరలా తానే తన సోదరుడితో కలిసి బెదిరించి బత్తాక -2లో

బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర- వేంపల్లి: బ్రాహ్మ ణుల సంక్షేమం ముఖ్యమంత్రి చంద్ర బాబుతోనే సాధ్యమని జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ బ్రహ్మణు అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయడం సంతోషకరమని చెప్పారు.. దేవాదాయ శాఖ ఆధీనంలో లేని చిన్న దేవాలయాల లోని అర్చక, పురోహితులకు దీప ధూప నైవేద్యాల కింద రూ 10 వేలు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం హర్షనీయమన్నారు. పురోహితులకు రూ 10 వేలు దూప నైవేద్యాల కింద ఇవ్వడం హర్షనీయమని కాబట్టి బ్రాహ్మ ణుల తరుపున సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2 నెలల నుంచి సమగ్ర విచారణ చేసి దేవదాయ శాఖ ఆధీనంలో లేని ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు డబ్బులు పెంచడం జరిగిందని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో బ్రాహ్మణు లకు న్యాయం జరుగుతుందని అన్నా రు. అలాగే బ్రాహ్మణ కార్పొరే షన్, క్రెడిట్ సొసైటీలకు పునర్వైభవం తీసుకొచ్చి అనేకమంది బ్రాహ్మణ కుటుంబాలకు చేయూతగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రావు, సుధాకర్ స్వామి, శేషగిరిరావు, ఐ. భాస్కరరావు పాల్గొన్నారు

యర్రగుంట్ల ఎంపీడీవోగా రమణయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల అభివృద్ధి అధికారిగా సి.వెంకటరమణయ్యను నియమి స్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటి వరకు ఈయన పెద్ద ముడియం మండల ఎంపీడీవోగా పనిచేశారు. ఇక్కడ పనిచేస్తున్న భాగ్యలక్ష్మీని నంద్యాల జిల్లా రుద్రవరం మండల ఎంపీడీవోగా బదిలీ చేశారు. రమణయ్య శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

సమస్యలను పరిష్కరించండి :జడ్పీటీసీ బాలయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గ్రామీణ ప్రాంత సమస్యలు పరిష్కరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య అన్నారు. మండల ఉపాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి అధ్య క్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని తద్వారా వ్యాధులు ప్రబలకుండా చూడాలని సూచించారు. సమావేశంలో అజెండాలోని 16 అంశాలకు సంబందించి సదరు శాఖల అధికారులువివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రంతుల్లయ్యతో పాటు అధికారులు పాల్గొన్నారు.

7 నుండి శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం కె బుడు గుంటపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో ఆలయ ధర్మకర్త దేసూరి మహేశ్వరి, సుబ్రమణ్యం ఆధ్వర్యంలో వెలసిన శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి వారి వార్షిక పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు 7 అక్టోబర్ 2024 తేదీ సోమవారం ఉదయం నుండి 12 అక్టోబర్ 2024 తేదీ శనివారం వరకు జరుగుతాయని సిద్దేశ్వర, వెంకటరత్నం తెలిపారు.7 తేదీ సోమవారం సాయంత్రం అంకురార్పణం,8 తేదీ మంగళవారం సాయంత్రం హంసవాహన ము, 9 తేది బుధవారం సాయంత్రం ఎదుర్ కోళ్ ఉత్సవము (రాయబారము), చంద్రప్రభ వాహనము,10 తేదీ గురువారం ఉదయం, సాయంత్రం గజ వాహనము, కళ్యాణోత్సవం,గరుడ వాహనము,11 తేదీ శుక్రవారం ఉదయం సాయంత్రం హనుమంత వాహనం, అశ్వవాహన ము, ప్రణయ కళ్యాణోత్సవం,12 తేదీ శనివారం ఉదయం సాయంత్రం రథోత్సవము, చక్రస్నానము, శ్రీపుష్పయాగము, ధ్వజారోహణము తదతర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతాయన్నారు. భక్తులు ఈ మహత్తర సదవకాశమును సద్వినియోగించుకుని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. పై కార్యక్రమములన్నీ శ్రీమాన్ రామాయణం అశోక్ కుమార్ స్వామి అధ్వర్యంలో జరుగుతాయన్నారు.

ప్రమాణాలను పాటించని వాటర్ ప్లాంట్స్ యజమానులు

లోపించిన పర్యవేక్షణ - రోగాల బారిన ప్రజలు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండలం పరిధిలోని పలు గ్రామాల ప్రజల వీక్నెస్ ను అడ్డం పెట్టుకొని కొంతమంది వ్యాపారస్తులు త్రాగు నీటితో చేస్తున్న వ్యాపారం జోరుగా ఉంది ఈ దశలో మండల వ్యాప్తంగా వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టు కొచ్చాయి. ఇప్పుడు పట్టణాలు, గ్రామాల ల్లో సైతం ఈ వాటర్ ప్లాంట్లు దర్శనమి స్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉన్నా కూడ మినరల్ వాటర్ కే చాలా మంది అలవాటు పడ్డారు. మినరల్ వాటర్ నీరు ప్రజలకు నాణ్యత ప్రమాణాలతో అందుతుందా లేదా అనే విషయంపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఖాజీపేట మండలం లో పదుల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్లు భారీగా వెలిశాయి. ప్రజల నుంచి వీటికి ఆదాయం ఆధరణ భారీగా లభిస్తుండటంతో చాలామంది మినరల్ వాటర్ వ్యాపారం ప్రారంభిచా రు. అయితే వీటిలో నిబంధనల మేర నడిపే మినరల్ వాటర్ ప్లాంట్ల సంఖ్య వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుం డటంతో మినరల్ వాటర్ ప్లాంట్లలో కలిపే ద్రవాలు.. ఐఎస్ఐ ముద్రతో ఉన్నాయా లేక.. నకిలీవి వాడుతున్నారా అని ఎప్పటికప్పుడు అధికారు లు తనిఖీ చెయ్యాలిసివున్న అధికారుల పర్యవేక్షణ లోపిం చింది. మినరల్ వాటర్ తాగే ప్రజలు అధిక సంఖ్యలో ఉన్న నేపథ్యంలో వాటి నాణ్యతా ప్రమాణాలపై దృష్టి పెట్టక పోవడంతో ప్రజలు నిత్యం రోగాల బారిన పడుతున్నా రని పలువురు ప్రజలు విమర్శలు చేస్తున్నారు. మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అనుమతి గల వాటర్ ప్లాంట్లను గుర్తిం చడమే కాక.. అనుమతి లేని ప్లాంట్లను సీజ్ చేయా లని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిని గుర్తించాల్సి న అవసరం ఉందని కోరుతున్నారు.

ఇప్పటికైనా మండల వ్యాప్తంగా సంబంధిత అధికారులు మినరల్ వాటర్ ప్లాంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఖాజీపేట మండల పరిధిలో నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాల న్నారు. మరి దీనిపై అధికారులు ఏ మేరకు స్పందిస్తారో చూడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఒంటిమిట్ట ఎంపీడీవోగా సోమశేఖర్

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట ఎంపీడీవోగా శుక్రవారం సోమశేఖర్ బాధ్యతలు చేపట్టారు. చక్రాయపేట మండలం నుంచి బదిలీ అయి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన రెడ్డయ్య లక్కిరెడ్డిపల్లి కు బదిలీ అయ్యారు. కొత్తగా వచ్చిన ఎంపీడీవో సోమశేఖర్ ను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల అభి వృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఎంపీడీవో మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం అమలు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు కాంట్రా క్టర్ ఎస్ వి రమణ మాజీ మండల ఉపాధ్యక్షులు నామాల వెంకటయ్య పసులేటి వెంకటరమణ అంగదాల వెంకటసుబ్బయ్య కృష్ణారెడ్డి వార్డ్ మెంబర్ వెంకటరమణ లక్కిరెడ్డి రోశయ్య ఆలూరు వెంకటయ్య చింతరాజుపల్లి రమణ నడిం పల్లెమొలాలి డాక్టర్ పశువులేటి కృష్ణ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ డిఫెన్స్ ది ఆర్ట్ అండ్ సైన్స్ ఆఫ్ ఎతికల్ హాకింగ్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య యూనివర్సి టీ, రాజంపేట నందు శుక్రవారం డిజిటల్ డిఫెన్స్ ది ఆర్ట్ అండ్ సైన్స్ ఆఫ్ ఎతికల్ హాకింగ్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి భరత్ కుమార్, సిఈఓ, లైఫాక్స్ టెక్నాలజీస్ వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక రంగంలో విద్యార్థులకు ఎతికల్ హ్యాకింగ్ గురించి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో హ్యాకింగ్ ను తట్టుకుని నిలబడేలా స్ఫూర్తిని పెంచారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, సిఎస్ఈ హెచ్ఓడీ డాక్టర్ ఎం సుబ్బారావు, ఏఐడీఎస్ హెచ్ఓడీ డాక్టర్ పి ఫణీంద్ర కుమార్, ఏఐఎంఎల్ హెచ్ఓడి డాక్టర్ టి హరికృష్ణ, కో-ఆర్డినేటర్ డాక్టర్ మెరిన్ ప్రసన్న, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేగు బంధం.. తల్లడిల్లుతోంది.!

(మొదటి పేజీ తరువాయి) లాక్కొని బెదిరించా రని వివరించారు. బత్తాక లేకుండానే తన కొడుకు కువైట్ వెళ్లాడని, వెళ్లిన 20 రోజులకే కోడలు రేవతి బలవంతంగా తన కొడుకును స్వదేశానికి పిలిపించు కొని వత్తలూరు వడ్డి పల్లెలో తన దగ్గర ఉన్న తన కుమారుడిని తన కోడలు రేవతి, ఆమె పెద్దమ్మ ఇందిరమ్మ, తండ్రి వెంకటేష్ ను తీసుకొచ్చి కుమార్తె కాలు విరిగిందన్న నెపంతో తన కుమారుడిని అత్తగారింటికి తీసుకెళ్లారన్నారు. వెళ్లిన రోజే భార్య, భర్తల మధ్య గొడవ జరిగి ఆగస్టు 25 న భార్య, మామ తనను కొట్టి వేధించినట్లు తన కుమారుడు తమకు చరవాణి ద్వారా తెలియజేసి మరుసటి దినం ఆగస్టు 26 నుంచి కనబడకుండా అదృశ్య మయ్యాడని ఆవేదన చెందారు. నాటి నుంచి నేటి వరకు 45 రోజులుగా తన కుమారుడి కోసం తమకు తెలిసిన అన్ని ప్రాంతాలలో గాలిస్తున్నామని, నేటి వరకు ఆచూకీ తెలియరాలేదని విలపించారు. ఈ విషయమై ఆగస్టు 27 న చిట్వేలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు కూడా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ తెలియ లేదన్నారు. అమాయకుడైన తన కుమారుడికి మాయమాటలు చెప్పి తన కోడలు, అత్త-మామ తమ పుట్టింటికి తీసు కెళ్లి తన కుమారుడిని ఏదైనా చేశారా అని అనుమా నం వ్యక్తం చేశారు. పోలీసులు ఈ దిశగా విచారణ చేపట్టాలని కోరారు. తన కుమారుడి ఆచూకీ తెలిసినవారు 6304065931, 9505964196 అనే నెంబర్లకు కు సమాచారం అందజేసి తమకు పుత్ర భిక్ష ప్రసాదించాలని ప్రాధేయపడ్డారు.

సంచార పన్నుల వసూలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పుర పాలక సంఘం నందు మున్సిపల్ కార్యాల యంలో ప్రజలు పురపాలక సంఘమునకు చెల్లించవలసిన ఆస్తి పన్ను,నీటి పన్ను,ట్రేడ్ లైసెన్సు,ఖాళీ స్థలాల పన్ను,మొదలగు పన్ను వసూళ్ల మెరుగుపరుచుటకు సంచార పన్ను వసూలు కేంద్రాన్ని మున్సిపల్ కమిషనరు రాముడు శుక్రవారం ప్రారంభించారు. ప్రజ లు అందరూ ఈ సదవకాశమును వినియో గించుకొని సదరు సంచార పన్ను వసూలు కేంద్రం నందు పన్ను చెల్లించి ఆన్ లైన్ రసీదులు పొందవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమం నందు రెవెన్యూ అధికారి ముని కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు సుధన్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోగా కిరణ్‌మోహన్

విశాలాంధ్ర-చెన్నూరు : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కిరణ్‌మోహన్ రావు శుక్రవారం బాధ్యత లు చేపట్టారు. ఈయన సత్య సాయి జిల్లాలో విధు లు నిర్వహిస్తూ బదిలీపై చెన్నూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మండ లంలోని ప్రజా ప్రతి నిధులు అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో సుబ్రమణ్య శర్మ నందికొట్కూరుకు బదిలీపై వెళ్లారు.

..కలెక్టర్ ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి) పోలీస్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ.50వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది. ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆసుపత్రి యాజమా న్యానికి జిల్లా కలెక్టర్ సూచించా రు. ప్రభుత్వం తరఫున తనకు ఆర్థిక సహా యం అందజేసిన జిల్లా కలెక్టరుకు మహిళా పోలీస్ వరలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజరాజేశ్వరి దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మెయి న్ బజార్లో ఉన్న అమ్మవారి శాలలో శుక్రవారం కన్యకా పరమేశ్వరి రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి శాలలో అర్చకులు ఏలేశ్వరం గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని నూతన వస్త్రాలతో పూలమాల తో శోభాయ మానంగా అలంకరిం చారు. ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి వచ్చి మంగళహారతి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కడపరోడ్డుకు ఎస్‌బిఐ

- బ్రాంచిపరిధిలో 20వేల ఖాతాదారులు
- రూ.15కోట్లు పంట రుణాల లక్ష్యం

:మేనేజర్ కృష్ణానాయక్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి మెయిన్ బజారులోని భారతీయ స్టేట్‌బ్యాంకు (ఎస్‌బిఐ) మెయిన్‌బ్రాంచ్‌ను కడప రోడ్డులోని టీటీడీ కళ్యాణమండపం సమీపంలో నూతనంగా నిర్మించిన ప్రైవేటు భవనంలోకి మార్పు చేస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ కృష్ణానాయక్ తెలిపారు. ఈ నెల 7వ తేదీ సోమవారం బ్యాంకును అక్కడ ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. ఖాతాదారులు ఈవిషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా కృష్ణానాయక్ మాట్లాడుతూ బ్రాంచ్ పరిధిలో సుమారు 20వేల మంది ఖాతాదారులు ఉన్నట్లు తెలిపారు. వ్యవ సాయ రంగానికి సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజన్‌లలో రూ.15కోట్ల మేర రైతులకు పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు మేనేజర్ వివరించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీ భవానిదేవి అలంకారంలో శ్రీ ఉమా మహేశ్వరి దేవి అమ్మవారు

విశాలాంధ్ర-రాయచోటి : దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు రాయచోటి పట్టణం యస్ యన్ కాలని చెక్ పోస్ట్ శివనంది సర్కిల్‌లో వెలిసిన శ్రీ ఉమా మహేశ్వర దేవి ఆలయంలో శ్రీ ఉమా దేవి అమ్మవారు శ్రీ భవాని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం ప్రధాన అర్చకులు నటరాజ స్వామి వారి ఆధ్వర్యంలో ఆలయంలోపూజ జపాదయ: తీర్థ ప్రసాద వినియోగం. శ్రీ ఉమా మహేశ్వరి దేవి ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నివసతి ఏర్పాట్లు చేసామని, భక్తులు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగాలరని ఆలయ కమిటి సభ్యులు కోరారు. అమ్మవారి చల్లని దివెనలతోఅన్నమయ్య జిల్లా ప్రజానీకం చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

బాలాత్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర-గాలివీడు: రెండవరోజు బాలా త్రిపుర సుందరీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని గోపనపల్లె గ్రామం పూజారివారిపల్లిలోని ఇరుగులమ్మ ఆలయంలో శుక్రవారం రెండవరోజు అర్చకులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు అమ్మవారిని పూజిస్తే కలిగే ప్రయోజ నాలను వివరిస్తూ అమ్మను భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి శత్రువులను లేకుండా చేస్తుందని, ధనాధాయాన్ని పెంచుతుందని వ్యాఖ్యానించారు.అంతేగాక ఆయుష్షును వృద్ధి చేసి,ఆరోగ్య బలాన్ని ఇస్తుందన్నారు.అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

పిడుగుపాటుకు మృతిచెందిన ఆవుకు పంచనామా

విశాలాంధ్ర-గాలివీడు: పిడుగుపాటుకు మృతి చెందిన ఆవుకు పంచనామా నిర్వహిం చినట్లు మండల పశు వైద్యుడు డా.టి.భాస్కర్ తెలిపారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి అరవీడు గ్రామం శ్రీనగర్ కలనీకి చెందిన లక్ష్మీ దేవి పాడి ఆవు పిడుగుపాటుకు మృత్యువాత పడిన విషయం తెలుసుకున్న పశు వైద్యుడు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.తన కుటుంబానికి ఆధారమైన పాడి ఆవు మృతితో ఉపాధి కోల్పోయామని,తమ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని బాధితు రాలు విజ్ఞప్తి చేస్తోంది.

అంగన్వాడీలు, ఏఐటీయూసీ నాయకులపై పెట్టిన కేసులు కొట్టివేయాలి

విశాలాంధ్ర-రాయచోటి : గత ప్రభుత్వ పాలనలో అంగన్వాడీల సమ్మె సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన అంగన్వాడీల ఆందోళనలో అంగన్వాడీలు, ఏఐటీయూసీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేయాలని జిల్లా, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, కో కన్వీనర్ సరోజమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీలు, ఏఐటీయూసీ నాయకులు కోర్టు కు హాజరై అనంతరం అక్రమ కేసులు కొట్టివేయాలని అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని గత ప్రభుత్వ పాలనలో 42 రోజుల పాటు అంగన్వాడీలు వీరోచిత పోరాటం చేశారని అప్పటి ప్రతి పక్ష పార్టీలు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అంగన్వాడీలను ఆదుకుంటామని చెప్పారని, అంగన్వాడీల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని సమ్మె సందర్భంగా పెట్టిన అక్రమ పోలీసు కేసులు కొట్టివేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ జీవో జారీ చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు చేస్తున్న 4 యాప్లు ఒకే యాప్‌లో మార్పు చేయాలని, పెండింగ్లో ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు సుజాత, అనురాధ, మురళి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

8న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని మండలంలో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 8వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలసర్వసభ్య సమావేశం ఉంటుందని మండల ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు హాజరుకావాలని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థి మరియు బిమఠం జడ్పిటిసి సభ్యులు ముత్యాల రామ గోవిందరెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి వారి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తామని మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీలు గ్రామాల వారీగా సమస్యలపై సమావేశంలో చర్చిస్తామని ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ పౌరవ సరఫర శాఖ, ఎక్సైజ్ శాఖ, తాగునీటి పారిశుద్ధంపై చర్చలు, వ్యవసాయ శాఖ ఉద్యాన వనశాఖ, గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా మరియు సర్వ శిక్ష అభియాన్ ప్రాథమిక విద్య పై చర్చలు వైద్య ఆరోగ్య పై చర్చలు, పశు సంవర్థకశాఖ శాఖ పై చర్చ గృహ నిర్మాణం, మైనర్ ఇరిగేషన్ శాఖ పై, రోడ్డు రవాణా సంస్థ, విద్యుత్ శాఖ, శిశు సంక్షేమ, పంచాయితీరాజ్ శాఖ ,వెలుగు పథకం, మత్స్యకార శాఖ, అటవీ శాఖ, దేవదాయ శాఖ ఇరిగేషన్ శాఖ పలు అంశాల పైన చర్చలు ఉంటాయని మండల స్థాయి అధికారులతో పాటు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

అక్రమాలకు పాల్పడేది బిటెక్ రవి, రామగోపాల్‌రెడ్డిలే..

- పులివెందుల ప్రాంత అభివృద్ధి ఘనత వైఎస్ కుటుంబ సభ్యుదే
- టిడిపి నాయకులపై నిప్పులు చెరిగిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-పులివెందుల: వందరోజుల పాలనలోనే పులివెందుల ప్రాంతంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడింది టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిలేనని వైసీపీ నాకులు ధ్వజమెత్తారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి ఘనత వైఎస్ కుటుంబ సభ్యులదేనని వారు వెల్లడించారు. పులివెందుల పట్టణంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వంద రోజుల్లోనే పులివెందుల ప్రాంతాన్ని మట్కా, జూదం, అక్రమ మైనింగ్ లతో భ్రష్టు పట్టించిన ఘనత బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డిలకే చెల్లుతుందన్నారు. గత రెండు రోజులుగా రామగోపాల్ రెడ్డి , బిటెక్ రవి మట్కా జూదం,అక్రమ మైనింగ్ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. మీరు అధికారం లో కి రాగానే సజావు గా సాగుతున్న మైనింగ్ వ్యవస్థను, మైనింగ్ లీజు దారులను భయపెట్టి మీ వద్దకు రప్పించుకొని వారి నుంచి మీ నాయకులకు అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలను కట్టబెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ,మా కమిషన్ మాకు ఇచ్చి మైనింగ్ యథేచ్ఛగా జరుపుకోవచ్చు అని మీరు, మీ నాయకులు మాట్లాడటం మీకు గుర్తు లేదా అన్నారు. సాక్షాత్తు జిల్లా ఎస్పీ నే అక్రమ మైనింగ్ ఉంది అంటే మీరు బుకాయించడం ఎంత వరకు సమంజసమన్నారు. మీరు ఈ విషయం పై ఎక్కడ ప్రమాణం చేయగలవు చెప్పాలని వారు సవాల్ విసిరారు. ఏ మాత్రం అవగాహన లేకుండా నువ్వు మాట్లాడుతున్న టిఫెన్ బైరిటీస్ గనులు గాని మరేదైనా గనుల లీజులు గానీ మా స్వంత పార్టీ నాయకులు , మా అనుచరులు చేస్తున్న మైనింగ్ లీజులు,కార్యకలాపాలు కూడా ప్రభుత్వ నిబంధనలు మేర లేకపోతే వాటిని ఆపించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, మా వైఎస్ కుటుంబానికి మాత్రమే దక్కుతుంది, దీని గురించి కాస్తా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. నీకు ఇది నాకు అది అని దామాషా ప్రకారం కమీషన్లు, మామూళ్ల మత్తులో జోగుతూ ప్రజా వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తూ ఈ రోజు ఒక చిన్న గ్రామం లో హత్యలు చేసుకోనేదానికి కూడా జిలెటెన్ స్టిక్స్ లభిస్తున్నాయంటే ఈ ప్రభుత్వ వ్యవస్థ ఎంత అధ్వాన్నం గా ఉందో ఒక సారి వెన్నక్కి తిరిగి చూసుకోవాలని, నిజంగా వైఎస్ ప్రతాప్ రెడ్డి అక్రమంగా , నిభందనలు కు వ్యతిరేఖంగా జిలెటిన్ స్టిక్స్ అమ్మిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం ఆయనకు లైసెన్స్ కూడా లేదు అనేది తెలియని దౌర్భాగ్య స్థితి ప్రస్తుత ప్రభుత్వ ప్రతినిధికి నెలకొందా అని అడుగుతున్నాం.....ప్రతాప్ రెడ్డిగారి కి 2021 మార్చి లోనే లైసెన్స్ రద్దు చేయడం జరిగింది.దీని పై త్వరలోనే పరువూ నష్టం దావా కూడా వేయబోతున్నం అని, ఎంత సేపు ఆ స్కూల్ లో బల్లలు లేవు , ఈ స్కూల్ లో మరుగు దొడ్లు లేవు అని కాకుండా నువ్వు ఎమ్మెల్సీ గా ఎన్నిక అయ్యినప్పుడు నుంచి గానీ, ఈ వంద రోజుల్లో గానీ ఒక్క కుర్చీ గానీ, ఒక్క బెంచి గానీ ఎక్కడైనా ఇచ్చావా అని, నాడు నేడు క్రింద స్కూళ్ల దశ దిశ మార్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిదే అని అన్నారు. వంద రోజుల పాలన లో కూటమి నాయకులు శాండ్ రీచ్ ల్లో , హౌసింగ్ సైట్ లలో ఉన్న వేల టన్నుల ఇసుక దౌర్జన్యంగా ,అక్రమంగా రవాణా చేయలేదు అని చెప్పగలరా ఉచిత ఇసుక అనేది కేవలం పత్రికా ప్రకటన లకు మాత్రమే పరిమితం అయ్యింది తప్ప ప్రజలకు ఎవ్వరికీ ఇసుక అందుబాటులోకి రాలేదు అనేది వాస్తవం కదా , టిడిపి నాయకులు ప్రజలకు అధిక ధరలకు ఇసుక ను అమ్మిన మాట వాస్తవం కాదా, మీకు చిత్త శుద్ధి వుంటే వీటన్నింటి పై ప్రమాణం చేయడానికి మీరు సిద్ధమేనా.....అంటూ సవాల్ విసిరారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కళాశాల కు సాక్షాత్తూ జాతీయ వైద్య విద్యా మండలి 50 సీట్లు మంజూరు చేస్తే వాటిని వద్దు అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని, అతనికి వత్తాసు పలికి మీ ఇద్దరు పులివెందుల ప్రాంత ద్రోహులు గా చరిత్ర లో నిలిచారన్నారు. పులివెందుల లో గత ప్రభుత్వం లో మట్కా జూదం ఆడితే ఎంతటి వారిని అయిన ఉపేక్షించే పరిస్థితి లేకుండా ఉండేది అనేది వాస్తవం అని, మా ప్రభుత్వం లో వైఎస్సార్సీపీ కి చెందిన వ్యక్తి మట్కా ఆడుతుంటే అతని పై ఎన్నో సార్లు పులివెందుల పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేస్తే అతని తరుపున వైఎస్ కుటుంబం ఒక్కరోజు కూడా వత్తాసు పలకలేదని అనేది పోలీసు రికార్డులు పరిశీలిస్తే అర్థం అవుతుందన్నారు. పులివెందుల అభివృద్ధి అనే మాట మాట్లాడే అర్హత కూడా మీకు లేదని, పులివెందుల అభివృద్ధి పై చిత్త శుద్ధి ఉంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయం లో మిగిలిన 10 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేసి మిమ్మల్ని మీరు నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. పులివెందుల లో ఎస్టీ ల భూమలను తక్కువ ధరకే కొనుగోలు చేసి అధికారులను మేనేజ్ చేసి డికే టి భూములను నువ్వు ఎలా నీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నావ్ రాంగోపాల్ రెడ్డి, దీని పై నువ్వు విచారణకు సిద్ధమేనా అంటూ సవాల్ విసిరారు. ఇక నైనా మంచి బుద్ధి తెచ్చుకొని ప్రజలకు మేలు చేకూర్చే పనులు చేయాలని పత్రికాముఖంగా తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వేముల మండల వైఎస్‌ఆర్సిపి నాయకుడు సాంబశివరెడ్డి, సింహాద్రిపురం ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర వైఎస్‌ఆర్సిపి నూర్ భాషా సంఘం అధ్యక్షులు హొతూరు రసూల్, ఎర్రపల్లి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీస్, వైఎస్‌ఆర్సిపి నాయకుడు బండి రామన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు ఆవు దూడ మృతి

విశాలాంధ్ర– పులివెందుల: పిడుగుపాటు తో ఆవు కోడె దూడ మృతి చెందిన సంఘటన సింహాద్రిపురం మండలంలోని బి చెర్లోపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. బి చెర్లోపల్లి గ్రామానికి చెందిన అన్నవరం సతీష్ కుమార్ రెడ్డి ఆవును కోడెదూడను పొలం వద్ద మేపుతూ ఉన్నాడు. శుక్రవారం సాయంత్రం వర్షం పడుతున్న సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా పిడుగు పడటంతో ఆవు కోడెదూడ మృతి చెందింది. ఈ సందర్భంగా రైతు సతీష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు విలువచేసే ఆవు కోడెదూడ పిడుగు పడి మరణించడం వల్ల తనకు తీవ్ర నష్టం సంభవించిందని బోరున విలపించాడు. ప్రభుత్వం తరపున సతీష్ రెడ్డిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి: ఎంపీపీ

విశాలాంధ్ర– లింగాల: మండలాభివృద్ధికి అధికారు లందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని ఎంపీపీ రమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీ వో శ్రీనివాసరెడ్డి మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ అధికారు లందరూ సమిష్టి కృషితో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల ను పరిష్కరించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చాల న్నారు. ఏవో రమేష్ మాట్లాడుతూ రబీలో పప్పు శనగ పంట సాగు చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీపై విత్తన శనగలను మంజూరు చేసిందన్నారు. అవసరమైన రైతు లు ఆయా రైతు సేవా కేంద్రంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే పశువైద్యాధికారి మంగేష్ మాట్లాడుతూ కొత్తగా పేయ దూడల ఉత్పత్తి పథకం అమలులోకి వచ్చిందన్నారు. తహ శీల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ చుక్కల భూములను ఇనాము భూములను డికెటి భూములను ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో ఉంచిందని, ఇవి రిజిస్ట్రేషన్లు కావని ఆయన సభ్యులకు తెలియ జేశారు. తదుపరి ప్రభుత్వం నిర్ణయం వెల్లడిం చేంత వరకు ఈ భూములు ఫ్రీహోల్డ్‌లోనే ఉంటాయ న్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించా లని కోరారు. కార్యక్రమంలో ఏవో లోకేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

(మొదటి పేజీ తరువాయి) గడిపామన్నారు. క్రీడలు ఆస్వాదించే వారు కచ్చితంగా మానసిక ఉల్లాసాన్ని పొందడంతో పాటు, విద్యను అభ్యసించే విషయంలో కూడా ముందుకు వెళతారన్నారు. ప్రతి విద్యార్థి తమ చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి ని పెంచుకోవాలని ఆకాంక్షిస్తున్నా రన్నారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు క్రీడలపై ఉన్న ఆసక్తిని గమనించి స్పోర్ట్స్ మీట్,కాలేజ్ డే లను నిర్వహించు కొనేందుకు సమిష్టిగా నిర్ణయం తీసుకున్నామన్నారు.వైద్య విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నడం అభినంద నీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె.ప్రకాస్ బాబును రిమ్స్ అధికారులు, అన్ని విభాగాల విభాగాల అధిపతులు ఘనంగా సత్కరించారు. స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన వారికి మెడల్స్ ను, మెమెంటోల ను అదనపు ఎస్పీ చేతుల మీదుగా ఇప్పించారు. ఈకార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఐ ఎం హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. వెంకట్రా ముడు, జి ఎం సి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి, విభాగాధిపతులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కుల గణాంకాలతోనే మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం

విశాలాంధ్ర– పులివెందుల: ఎస్సీ కుల గణాంకాల తోనే మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ పేర్కొన్నారు. పులివెందుల లోని వైయస్సార్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సూర్యనారాయణను శుక్రవారం ఆయన పరామర్శిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి షెడ్యూల్ కులాలకు 15 శాతం రిజర్వేషన్లు మించలేదు 1950లో నూతన రాజ్యాంగంలో ఆనాటి జనాభాకు అనుగుణంగా ఇచ్చిన రిజర్వేషన్లు దాదాపు 75 సంవత్సరాలు దాటిన మరియు ఎస్సీ జనాభా పదిరెట్లు పెరిగిన కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచలేదన్నారు. దేశంలోని రిజర్వేషన్లు ఆయా కులాల జనాభా వారు ఒకే విధంగా లేరు ఎస్సీ కులాల జనాభా సేకరణ గత ప్రభుత్వాలు నిష్పక్షపాతంగా సర్వే చేయలేదని, ఎస్సీ కులాల జనాభా సేకరణ విషయంలో అక్రమాలు జరిగినవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగల జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ మాదిగలు తక్కువ ఉన్నట్లు ఒక సామాజిక వర్గానికి చెందిన దళిత అధికారులు ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ లోని 59 కులాలలో జనాభాను సర్వే చేయాలి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో కులగణంకాల నమోదు కేంద్రం ఏర్పాటు చేసి ఎస్సీ లోని ఉప కులాల వారు సెల్ఫ్ డిక్లరేషన్ దరఖాస్తు చేసుకోవాలని వీరి కంటే ముందు మూడు తరాల వారి వివరాలతో కులగణంకాలు కూడా స్పష్టం చేయాలని అట్టి కుల గణాంకాల డిక్లరేషన్ పైన తాసిల్దార్ గారు ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు వీఆర్వోలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన అన్నారు ఇప్పటికే ఎస్సీ ఎస్టీ కులాల బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలు పొంది విద్యా ఉద్యోగాలలో ఓసి లు మరియు బీసీలు అక్రమాలకు పాల్పడినారని సీనియర్ ఐఏఎస్ అధికారి వెంకట మునియప్ప తెలిపారు అదే విధంగా రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి జేసి శర్మ కమిషన్ షెడ్యూల్ కులాల జాబితాలో 16 కులాలకు పైగా వివక్షతకు లేని కులాలు ఉన్నాయని వాటిని తొలగించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇచ్చియున్నారని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డప్పు చర్మకారుల రాష్ట్ర కన్వీనర్ కే నాగభూషణం మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ కృష్ణమూర్తి మాదిగ మైలవరం మండల అధ్యక్షులు కే విజయ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉలిమెల్ల గంగులయ్య మాదిగ అంబకపల్లి అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు మానాలి

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్రంలో నాలుగు నెలల పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, నాటి జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు బేరీజు వేయాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు. శుక్రవారం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి నూట ఇరవై రోజులు అయిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయక, రాబోయే రోజుల్లో అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పుచుండడం సిగ్గుచేటుగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాలలో జగన్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే 1.30 లక్షల రెగ్యులర్ సచివాలయ ఉద్యోగాలు, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం, ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒకరు చొప్పున సచివాలయ, వార్డు వాలంటీర్ ఏర్పాటుతో 2 లక్షల మంది వాలంటీర్ల నియామకం, ఎన్నో రకాలుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలను స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి ఏ రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా సంక్షేమ, అభివృద్ధి పనులను చేపట్టలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుంచి కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయకపోగా, కొత్త ఉద్యోగాల నియామకాలు చేపట్టకపోగా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను తొలగిస్తుండడం దుర్మార్గమన్నారు. ప్రజలను కూటమి ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోం దన్నారు. ప్రభుత్వం వైఫ ల్యాలను సరిదిద్దుకోకుండా అడిగిన వారిపై ఎదురు దాడి చేస్తోందన్నారు. దేవు డిని రాజకీయం చేస్తున్నారు. దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామిని రాజకీయాలు చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్ట్ సైతం చంద్రబాబును మందలించినా వారిలో మార్పు రావడం లేదన్నారు. సనాతన ధర్మంను జనసేన అధినేత పవన్ కల్యాణే కనిపెట్టినట్లు, తను చెప్పినట్లుగా ఆచరించాలని ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఒక ప్రాంతం లోనేమో వరదలు ముంచెత్తాయి, మరో ప్రాంతంలో వర్షాలు కురవక కరవు రక్కసి రాజ్యమేలు తుంటే ప్రజలకు, రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. ఇంతవరకు రైతులకు పెట్టుబడి సాయం క్రింద రైతు భరోసా అందివ్వలేదన్నారు. రూ 20 వేలును ఒకే విడతలో రైతు భరోసా క్రింద త్వరగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి రాష్ట్రంలో యువతులు, చిన్నారుల అత్యాచారాలకు అంతే లేకుండాపోతోందని శ్రీకాంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ అరాచకాలు ఎక్కువ కాలం కొనసాగవన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జెడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష తదితరులు పాల్గొన్నారు.

శాఖ, మండల మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలో సుందరయ్య కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల రేపు నెలలలో జరిగే శాఖ, మండల మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ నెల 6వ తేదీ నుండి శాఖ మహాసభలు కొనసాగి ఈ నెల చివరికి పూర్తి పూర్తయి తాయని నవంబర్ 3వ వారం లో మండల మహాసభలు రెండు రోజుల పాటు నిర్వయిం చున్నామని ఈ సభలలో పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను, ఉద్యమ అనుభవాలను నిర్మాణాన్ని సమీక్షించి రాబోవు మూడు సంవత్సరాల కాలానికి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను నిర్దేశించు కోవున్నామని అలాగే దేశవ్యాప్తంగా హెచ్ మీరుతున్న మత ఉన్మాదాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను సమీక్షించి రాబోవు కాలంలో వాటిని ప్రజా ఉద్యమాలుగా నిర్మించుకునేందుకు అవసర మైన కసరత్తులను ఈ మహాసభలలో నిర్ణయాలుగా కర్తవ్యాలుగా తీసుకోబోతున్నా మని తాడిత, పీడిత వర్గాల ప్రజలను చేసి భవిష్యత్తులో పార్టీని గ్రామ గ్రామాన విస్తరింపచేసే విధంగా మహాసభల్లో మహా సభలలో లోతైన చర్చలను చర్చించనున్నా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి.హరి, గండి సునీల్ కుమార్, కార్యకర్తలు ఎద్దు. రాహుల్,నందవరం.గోపాల్ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ దేవి అవతారంలో అమ్మవారు

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలో ఉన్న పలుగురాళ్లపల్లె పంచాయతీలో సగిలేటి ఒడ్డున స్వయం భుగా వెలసిన శ్రీశ్రీశ్రీ కోదూరు దుర్గాంబ దేవి,దసరా నవరాత్రుల సందర్భంగా రెండో రోజు అనగా 04-10-2024 తేదీన శుక్రవారం భక్తులకు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. నేడు దుర్గాంబ అమ్మవారి పూజలో ఉభయ దాతలు బసిరెడ్డి ఈశ్వరరెడ్డి , బసిరెడ్డి చెన్నకృష్ణ రెడ్డి కుటుంబసభ్యుల చేత అభిషేకం, చండీ హోమం మరియు భక్తు లందరితో కలసి సామూహిక కుంకుమ అర్చనలు వేద పండితులు, పూజారులు జరిపించారు.పూజ కార్యక్రమా ల అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచన చేశారు. అమ్మవారి భక్తులందరూ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొన్నారు. చెన్నారెడ్డిపేట గ్రామ వాస్తవ్యుడు కాంట్రాక్టర్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు జరుగుచున్నది. రాత్రిపూట శ్రీ పట్టాభిరామ భజన మండలి సభ్యులు (మరాఠీ పల్లి గ్రామం) హరి భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్ని కార్యక్రమాలను, వచ్చిన భక్తులకు ప్రత్యేక వసతులను కల్పించాలి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.

రచ్చకెక్కిన రాజంపేట రాజకీయం.!

నేతల ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరిన వైనం- నియోజకవర్గ కార్యకర్తల్లోనూ అయోమయం

కుక్కలు చింపిన విస్తరిలా క్యాడర్ - అభివృద్ధిని మరచి ఆధిపత్యానికి పాకులాట -అధిష్టానం కల్పించుకోకపోతే అధోగతే...

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర రాజకీయాలనే శాసించే రాజంపేట నియోజకవర్గంలో నేతల మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరిందని చెప్పడంలో సందేహం లేదు. నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నేతల్లో తలెత్తిన ఆదిపత్య పోరుకు ఈనాటికి తెరపడలేదు. నాడు ఎమ్మెల్యే టికెట్ కోసం మొదలైన ఈ పోరు ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జి పదవి వరకు కొనసాగుతోంది. నాడు నియోజకవర్గ ఇన్చార్జిగా బత్యాల చెంగల రాయుడు కార్యకర్తలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజ కవర్గాలలో తనదైన శైలిలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి కార్యకర్తలకు అండగా నిలబడి అధికార పార్టీకి దీటుగా క్యాడర్ ను బలోపేతం చేశారు. వీరిరువురూ అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డారు.అయితే, అధిష్టానం వీరందరినీ కాదని మాజీ ఎంపీ, ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి బాలసుబ్రమణ్యం ను బరిలోదించింది. కేవలం ఎన్నికలకు 20 రోజుల వ్యవధిలో అభ్యర్థిని ప్రకటించడంతో సమయాభావం వలన సుగవాసి ఓటమిపాలవ్వడం తెలిసిన విషయమే. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఓటమిపాలైన ప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కూటమి సునామీ సృష్టించి అధికారం చేజిక్కించు కుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక రాజంపేట నియోజకవర్గంలో ఇన్చార్జి పదవి కోసం టికెట్ ఆశించిన నేతల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. ఎన్నికల ముందే బత్యాల చెంగలరాయుడు రాజంపేట నియోజకవర్గాన్ని వదిలి రైల్వే కోడూరు లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానంగా రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, సుగవాసి బాలసుబ్రమణ్యం మధ్య పోటీ మొదలైంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేపడుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి అందేలా సమిష్టి కృషితో ముందుకు సాగుతున్నారు.ఇటీవల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో నిర్వహించిన ఇన్చార్జిల సమావేశానికి సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరవ్వడంతో ఇన్చార్జి ఆయనే అని సుగవాసి వర్గీయులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు పార్టీ జాతీయ అధ్యక్షులు గానీ, రాష్ట్ర అధ్యక్షులు గానీ అధికారికంగా ఇంచార్జిని ప్రకటించలేదని సోషల్ మీడియాలో వైరల్ అయ్యి రచ్చ మొదలైంది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండవ విడత అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవం సందర్భంగా రాజంపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో నేతల మధ్య వర్గ పోరు బహిర్గతమైంది. అప్పటివరకు అంతర్గతంగా జరుగుతున్న ఆధిపత్య వర్గ పోరు తారాస్థాయికి చేరుకోవడంతో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమ నిర్వహణకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించింది. కానీ నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో నియోజకవర్గంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం అభాసుపాలయ్యిందని చెప్పడంలో సందేహం లేదు. కార్యక్రమంలో ఎక్కడా కూడా అధికారులు పాల్గొనక పోవడంతో ప్రజా సమస్యలు పక్కదారి పట్టాయి. ఈ నేపథ్యంలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఇటీవల టీ.సుండుపల్లి, ఒంటిమిట్ట, రాజంపేటలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలలో పాల్గొని అగ్ర నేతలను టార్గెట్ చేసుకొని బహిరంగంగానే విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అవినీతి పరులకు కొమ్ముకాస్తున్నాడని, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి అనుకూలంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సుగవాసి పాల్గొనే ప్రజా దర్బార్ కార్యక్రమాలకు అధికారులు ఎవరూ వెళ్లకుండా జిల్లా ఉన్నతాధికారి ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు ఆరోపించారు. వైసిపి కోవర్టుగా ఉంటూ తనను ఎన్నికలలో ఓడించారని మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, మేడా బాబు ను విమర్శించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను సైతం చంద్రబాబుతో ప్రమేయం లేకుండానే సమన్వయకర్తలను నియమించడంలో సొంత నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. దీంతో రాజంపేట నియోజకవర్గం లోనే కాక అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీతో పాటు విపక్ష నేతల్లో సైతం పెద్ద ఎత్తున చర్చకు దారితీసి టిడిపి శ్రేణుల్లో గొప్ప అలజడి మొదలైంది. ఐదేళ్లపాటు వైసీపీ నేతల ఆధిపత్యం ముందు నిలబడి పార్టీ కోసం అవమానాలతో పాటు అనేక అవస్థలను ఎదుర్కొన్న కార్యకర్తలు ఎవరి వెంట నిలబడాలో, తమ సమస్యలు ఎవరికి విన్నవించుకోవాలో తెలియక సందిగ్ధ స్థితిలో తలలు పట్టుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు, క్యాడర్ కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని ఎవరికి వారే గుసగుసలాడు కుంటున్నారు. అన్ని అర్హతలు కలిగిన రాజంపేట జిల్లా కేంద్రాన్ని కోల్పోవడం, వైద్య కళాశాలతో పాటు ప్రధాన కార్యాలయాలు తరలిపోవడంతో నిశ్చేస్తులై ఉన్న నియోజకవర్గ ప్రజలను వెన్ను తట్టి నడిపే నాయకుడు లేడని, ప్రధానంగా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలపై విచారణ జరిపించాలని కార్యకర్తలు అభిప్రా యాలను వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక పట్టణంలో ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్యను తీర్చి, పరిశ్రమలు స్థాపించి గల్ఫ్ వలసలను నియంత్రించి, అన్నమయ్య డ్యాం పునర్నిర్మాణం చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాల్సింది పోయి ఆదిపత్యం కోసం పాకులాడడం ఏంటని పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజానీకం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం కల్పించుకుని వర్గ పోరుకు తెరదించకపోతే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధోగతి పాలవ్వడం ఖాయమని టిడిపి అభిమానులు, కార్యకర్తలు చర్చించుకుం టున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో అధ్యక్షా.. నియోజకవర్గంలో ఈ గోలేంటి?, అని పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గం పై టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.!

జాతీయ సేవకులకు పురస్కారాల ప్రదానం

విశాలాంధ్ర-కడప వైవీయూ : సమాజ సేవ చైతన్యంలో మీ మార్గం అనుసరణీయం, ఆదర్శనీయమని యోగివేమన విద్యాలయం ఉపకులపతి ఆచార్యకే కృష్ణారెడ్డి అన్నారు.జాతీయ సేవా పథకం యోగి వేమన విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి విశ్వవిద్యాలయ స్థాయి జాతీయ సేవా పథకం పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ "దేశం అంటే మట్టి కాదోయ్ దేశం అంటే మనుషులోయ్" అన్న మహాకవి గురజాడ మాటలను అందిపుచ్చుకొని దేశ సౌభాగ్యం కోసం పాటుపడాలని సూచించారు. పురస్కార గ్రహీత లను అభినం దించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే టెంపోను కొనసాగు తుందని ఆశిస్తున్నామన్నారు. ప్రధానాచార్యులు ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి , రిజిస్ట్రార్ ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి , వై వి యు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎన్ వెంకట్రామి రెడ్డి, డాక్టర్ సి.యోగాంజనేయులు, (ప్రిన్సిపాల్, వైయస్సార్వి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, వేంపల్లి), డాక్టర్ కె. వెంకట సుబ్బా రెడ్డి(ప్రిన్సిపాల్, ఎస్.బి.వి.ఆర్. డిగ్రీ కళాశాల, బద్వేల్), షేక్ నూర్జహాన్ (ప్రిన్సిపాల్, ప్రభుత్వం బాలుర జూనియర్ కాలేజి)లకు జ్ఞాపిక, ప్రశంస పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైవియు ఎన్ఎస్ఎస్ పిఓలు, వాలంటీర్లు, పలు కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో

దసరా మహోత్సవాలు

శారదా దేవి అలంకరణలో వాసవి మాత

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రము పరిధిలో స్థానిక శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో దసరా మహోత్సవాలను వైభవంగా మూడో తేదీ నుండి 13 వరకు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మూడో తేదీ ఆర్యవైశ్య మహిళలతో కలిసి 102 కలిశములతో వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలోకి ఈశ్వరి దేవి ఆలయంలోకి మరి శివాలయం చుట్టూ అమ్మవారి శాలకు చేరుకుంటారు. ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు వివిధ రకాల అలంకారులతో ప్రత్యేకంగా ఆలయ కమిటీ చైర్మన్ బన్నూరు కృష్ణమూర్తి కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగానే శు క్రవారం తెల్లవారుజాము నుండి అమ్మవారి ప్రత్యేక పూజలు శ్రీ శారదా దేవి అలంకరణలో ఉభయ దాతలు కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు ఐదో తేదీ భవాని అలంకరణలో, ఆరో తేదీ అన్నపూర్ణ దేవి అలంకరణలో ఏడో తేదీ శ్రీదేవి వనవిహారిణి అలంకరణ తోట ఉత్సవం ఎనిమిదో తేదీన ధనలక్ష్మి అలంకరణ 9వ తేదీ సరస్వతి దేవి అలంకరణ 10 శ్రీ మహీషాసురమర్ధిని దేవి అలంకరణ 11వ తేదీ గాయత్రి దేవి అలంకరణ చండీ హెూమం 12వ తేదీ న విజయలక్ష్మి దేవి అలంకరణ 13వ తేదీ ఆదివారం శుద్ధ ఏకాదశి ఉదయం తొమ్మిది గంటలకు వసంతోత్సవం, రాత్రి 8 గంటలకు అమ్మవారి కి ఫాన్సుసేవ ఏర్పాట్లను కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో ఉత్సవాలను ఘనంగా నిర్ణయించారు వారు తెలిపారు.

మెడికల్ అండ్ హెల్త్ ఆర్డికి అభినందనలు..

విశాలాంధ్ర-కడప : వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రామ గిడ్డయ్యను పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంబారపు అహరోన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మా నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల అభ్యున్నతికి న్యాయమైన సమస్య ల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

అస్పియా అంజుమ్ మృతి కి కారకులను శిక్షించాలి

మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి : పట్టణంలో ముస్లిం మత పెద్దలు శుక్రవారం అస్పియా అంజుమ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక బెంగళూరు బస్టాండ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకుపెద్ద ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కు పుంగనూరు పట్టణానికి చెందిన అస్పియ అంజుమ్ ను కిరాతకంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వినతి పత్రం సమర్పించారు.దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ చిన్నారి హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి దోషులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 7 సంవత్సరాల చిన్నారిని అతి కిరాతకంగా హత్య చేసి న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని శాంతియుత ర్యాలీ చేపట్టిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు.చిన్నారి హత్యకు కారకులైన వారిని తెలుగుదేశం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని హామీ ఇచ్చారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సామాన్యులకు న్యాయం జరుగుతుందని ముస్లిం మత పెద్దలు యువతకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మత పెద్దలు ముస్లిం యువత పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ టీంకు ప్రతినిధులుగా ఎంపికైన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు జెఎన్‌టియూ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ టీంకు ప్రతినిధులుగా ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. బి.టెక్ మూడవ సంవత్సరము కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) చదువుతున్న జీవన్ బాస్కెట్‌బాల్ టీం పురుషుల టీంకు మరియు బి.టెక్ చివరి సంవత్సరము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న నిహిత కృష్ణ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ చదువుతున్న లక్ష్మి తనూజ మరియు మొదటి సంవత్సము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్) చదువుతున్న పీ. వైష్ణవిలు జెఎన్‌టియూ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ మహిళల టీంకు ప్రతినిధులుగా ఎంపిక అయినట్లు ఆయనన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

సుప్రీంకోర్టు ఆదేశాలపై ఏఐటీయూసీ హర్షం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో సాగుతున్న అయోమయానికి, చర్చలకు స్వస్తి పలకటానికి సుప్రీంకోర్టు చొరవ చూపి ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయటం పట్ల ఏఐటీయూసీ హర్షం తెలియజేస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టి పనిచేయాలని కోరారు

మయూరి బేకరీ అండ్ స్వీట్స్ ఏర్పాటు

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: బెంగళూరు బస్టాండు నందు కేరళకు చెందిన అద్భుతమైన రుచులతో అతి పెద్దగా మయూరి బేకరీ అండ్ స్వీట్స్ ఏర్పాటు చేశారు. శుక్రవారం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలలో ఉండే విధంగా మదనపల్లె పట్టణంలో కూడా బేకరీ అన్ని రకాలు, స్వీట్స్, అదేవిధంగా ఫ్రూట్ జ్యూస్, టీ స్నాక్స్ ఒకే చోట పెద్ద షాపుగా ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. మదనపల్లె ప్రజలకు ఎంతో ఎంత అద్భుతమైన రుచులతో ఇక్కడ స్వీట్స్ బేకరీ ఐటమ్స్ దొరుకుతాయని అన్నారు. ఏర్పాటుచేసిన నిర్వాహకులు షాజిత్ బాలన్ అభివృద్ధి చెందాలన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ మదనపల్లె పట్టణం వ్యాపారపరంగా అను కూలంగా ఉంటుందని ఇక్కడి మిత్రుల సహకారంతో మయూరి బేకరీ అండ్ స్వీట్స్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలందరూ కూడా మయూరి బేకరీ అండ్ స్వీట్స్ ను రుచి చూసి, తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ కుట్టి, ఆలీ, హరి, టిడిపి నాయకులు విద్యాసాగర్, ఎస్ఏ మస్తాన్, సుధాకర, బాలు స్వామి, గాంధీ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ వేధింపుల కేసుపై విచారణ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణం బండ్లవంక ప్రాంతంలో గత నెల 18న నమోదైన ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసుపై శుక్రవారం రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్ విచారణ చేపట్టారు. ఇదే ప్రాంతంలో లీలావతి అనే మహిళ తన ఇంటి నిర్మాణ పనులు చేసుకుంటుండగా పక్కనే నివాసముంటున్న రవి, నాగరత్న కులం పేరుతో దూషించారని పీలేరు పోలీసు స్టేషన్లో కేసు నమోదైందని డీఎస్పీ అన్నారు. ఈ మేరకు విచారించి నివేదికను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు అందజేస్తామని ఆయన తెలిపారు. సీఐ యుగంధర్, ఎస్సై బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎరువులు పురుగుమందుల షాపులు తనిఖీ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలోని ఎరువులు మరియు పురుగు మందులు షాపులను ఏడిఏ కృష్ణమూర్తి మరియు మండల వ్యవసాయ అధికారి ప్రసన్న ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా యూరియా ధరలను ఎమ్మార్పీ రేట్లకే ఇవ్వవలసిందిగా సూచించడమైనది. మరియు పురుగుమందులు అనుమతి లేనివి అమ్మినచో వారి యొక్క లైసెన్సులు క్యాన్సిల్ చేయబడును అనుమతి ఉన్న పురుగుమందులు మాత్రమే బిల్లులతో సహ రైతులకు విక్రయించాలని కోరడమైనది మరియు రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఒరిజినల్ ఆర్ డూప్లికేట్ అని పురుగుమందులను రైతులు నిర్ధారించుకోవాల్సిందిగా కోరడమైనది.

కళ్యాణ్ నేరగాని పట్ల

అప్రమత్తంగా ఉండాలి:పోలీసులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలోని వెంకటరెడ్డి పల్లి దళితవాడకు చెందిన కళ్యాణ్ అనే నేరగాడి పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసులు పేర్కొన్నారు. కళ్యాణ్ ను నమ్మితే నిండా మునిగిపోతారని పేర్కొన్నారు.ఓ మహిళా కానిస్టేబుల్ కు చెందిన బైకును కళ్యాణ్ వేరే వారి దగ్గర నగదుకు కుదవకు పెట్టి డబ్బు తీసుకుని మోసం చేశారన్నారు. క్రెడిట్ కార్డులు తయారు చేపిస్తానని, డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నాడన్నారు.ఇలా చాలామందికి కళ్యాన్ మోసం చేశాడన్నారు. కళ్యాణ్ ను నమ్మితే నిలువునా మోసపోతారని పోలీసులు హెచ్చరించారు. బ్యాంకులలో లోన్ ఇప్పిస్తానని, ఆధార్ కార్డు నెంబరు బ్యాంకు నెంబరు తీసుకొని మీ మొబైల్ కు ఓటిపి వస్తుంది చెప్పమని ఓటీపీ నెంబర్ తీసుకుని వెంటనే వెళ్లి బ్యాంకు అకౌంట్ లో ఉన్న డబ్బులు అన్నింటిని డ్రా చేసుకొని మోసం చేస్తాడన్నారు. జిల్లా అధికారుల పేరు, ఫోటో పెట్టి వాట్సాప్ ఖాతా సృష్టించే సైబర్ నేరగాళ్లను నమ్మవద్దని పోలీసులు తెలిపారు. సైబర్ నేరగాళ్లు హలో హౌఆర్ యూ,వేర్ ఆర్ యూ అంటూ నమ్మించి తమ మాయలో వేసుకుంటారన్నారు. కొందరికి మెసేజ్ లు,మరి కొందరికి అత్యవ సరంగా డబ్బులు పంపాలని వచ్చే మెసేజ్ లను నమ్మవద్దన్నారు.ఇలాంటి సందేశాలు వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని పోలీసులు కోరారు.

ఫ్రైడే డ్రైడే ద్వారానే దోమలను అదుపు చేయవచ్చు

సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని సచివాలయం 1,2,3,4, పరిధిలో, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి శుక్రవారం పరిశీలిం చారు. గృహములను సందర్శించి, ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. దోమల ద్వారా వచ్చు జ్వరాలు, ముఖ్యంగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదలగునవి రాకుండా ఉండాలంటే, ముందు దోమలను మనందరమూ కలిసి కృషి చేస్తేనే నియంత్రణ చేయగలమని ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం, ఫ్రై డే డ్రై డే, పాటిస్తే, దోమలను, గ్రుడ్లు, లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలుగుతామని ఆయన తెలిపారు. ప్రతి వక్కరు దోమ తెరలు వాడుకోవాలని, దోమ కాటుకు గురి అయ్యి,వచ్చే జ్వరాల వల్ల ప్రైవేట్ హాస్పిటల్స్‌కు పోయి, లక్షలు, ఖర్చులు పెట్టుకోవద్దని, ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించు కోవాలని, పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి వక్కరు పాటించాలన్నారు. అనంతరం లార్వా బ్రీడింగ్ ప్లేసెస్ గుర్తించి,అబేట్ మందును ఆశా కార్యకర్తల చేత పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమములో హెల్త్ అసిస్టెంట్ స్వామీ రంగయ్య, ఏఎన్ఎం చామంతి, ఎంఎల్‌హెచ్‌పి సుప్రియ, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లైన్‌మెన్‌కి గాయాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో విధులు నిర్వహి స్తున్న లైన్మెన్ శివకు రాయచోటి సుండుపల్లె ప్రధాన రహదారిలో అనుంపల్లి డౌన్ లో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో లైన్మెన్ కి కాలికి గాయాలయ్యా యినట్లు స్థానికులు తెలిపారు,108 అంబులెన్స్ లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత పవన్‌కు లేదు

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ

విశాలాంధ్ర- పీలేరు : అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వేషం, భాషా రెండు మారాయి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్యూలర్ పార్టీగా ఉన్న జనసేన కాస్త రైటిస్ట్ పార్టీగా మారిందా అనే సందేహం రాష్ట్ర ప్రజలకు కలుగుతోంది అని అన్నారు.బాధ్యత కలిగిన పదవిలో ఉండి, ఒక మతానికి చెందిన వేషాన్ని వేసుకుని, ఆ మతమే ముఖ్యమని మాట్లాడుతుంటే ఇతర మతాలకు అభద్రతా భావం ఉండదా..అని ప్రశ్నించారు? మతం అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమైతే.. అదే సిద్ధాంతానికి పవన్ కళ్యాణ్ డబుల్ ఏజెంట్ అయ్యారు అని అన్నారు. ప్రధాని మోడీ గారి దర్శకత్వంలో యాక్టింగ్ చేసే మీకు రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతికత లేదు అని మండిపడ్డారు. మరో సారి రాహుల్ గాంధీ గారి గురించి అసందర్భంగా పిచ్చి పిచ్చిగా మాట్లాడితే అదే రీతిలో సమాధానం చెప్తాం అని హెచ్చరించారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : తిరుపతి తిరుమల దేవస్థానం వేంకటేశ్వరస్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన స్వర్ణాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, సతీమణి భువనేశ్వరి కు రేణిగుంట విమానాశ్రయంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి సిఎం ను కలిసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.చంద్రబాబు, భువనేశ్వరి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు,సాయి వికాస్ రెడ్డి కి భుజం తట్టి భరోసా ఇచ్చారు.

ఏకపక్ష నిర్ణయం తగదు

చైర్మన్ రాజీనామాపై మాజీ ఎమ్మెల్యే సుధీర్ స్పందన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైసీపీ పక్షాన విజయం సాధించి ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్న మూలె హర్షవర్ధన్‌రెడ్డి వైసీపీకి రాజీనామా చేయడం తగదని తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి సూచించారు. సమస్యలుంటే కౌన్సిలర్లతో చర్చించాలే తప్ప ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. హర్షవర్ధన్‌రెడ్డిని చూసి నాడు పదవి ఇవ్వలేదని మాజీ మంత్రి మైసూరారెడ్డి తనయుడు కావడం వల్లనే సభ్యులంతా ఏకగ్రీవంగా పదవి కట్టబెట్టారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. వైసీపీ బలంగా ఉన్న నేపథ్యంలోనే ఎర్రగుంట్లలో 20 కౌన్సిల్ వార్డులు గెలుపొందడం జరిగిందని వివరిస్తూ ఏకపక్ష నిర్ణయాలు ఇబ్బందులుకలిగిస్తాయని ఆయన సూచించారు. తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని వైసీపీలోనే కొనసాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పురపాలిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పించా ప్రాజెక్టును సందర్శించిన డీఈ

విశాలాంధ్ర – సుండుపల్లె : మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ పించ ప్రాజెక్ట్ ను డిఈ చెంగల్ రాయుడు తో పాటు స్పందన కార్యక్రమంలో పింఛ ప్రాజెక్ట్ కుడి కాలువ గేటు నిర్మాణం చేయుటకు వినతి పత్రం సమర్పించడం జరిగింది దానికి స్పందించిన అధికారులు శుక్రవారం రాము నాయక్ మెకానిక్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డి ఈ చెంగల్ రాయుడు మరియు ఏ ఈ ఈ నాగేంద్ర నాయక్, కుడి కాలువ తూమును పరిశీలించి గేట్లను త్వరగా పెట్టాలని రైతుల సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో అమ్ము నాయక్ ఉత్తమ రైతు జిల్లా గిరిజన నాయకుడు మరియు చిన్నంశెట్టి చిన్నసిద్దయ్య రైతు తెలుగుదేశం నాయకులు మరియు నాయిని వరదారెడ్డి రైతు పాల్గొనడం జరిగింది.

మహిళా పోలీసు వైద్య ఖర్చులకు కలెక్టర్ ఆర్థిక సహాయం

అక్టోబర్ 1న పింఛను పంపిణీలో భాగంగా... ప్రమాదానికి గురైన మహిళా పోలీస్

మెరుగైన వైద్య చికిత్సలు అందజేయాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచన

విశాలాంధ్ర – సుండుపల్లె : మండలం పొలిమేరపల్లి గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న ఏ. వరలక్ష్మి అక్టోబర్ 1న పింఛను పంపిణీ నిమిత్తం వెళుతుండగా అనుకోకుండా ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఈ విషయాన్ని సుండుపల్లి మండల ఎంపీడీవో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం సదరు మహిళా పోలీసును చికిత్స నిమిత్తం రాయచోటి నందలి సాయి ప్రశాంత్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందించడం జరుగుతోంది. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి స్థానిక సాయి ప్రశాంత్ హాస్పిటల్ కి వెళ్లి ప్రమాదానికి గురైన మహిళా పోలీస్ వరలక్ష్మిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందుతున్న వైద్య చికిత్స వివరాల గురించి సంబంధిత వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ.50వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది. ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం తరఫున తనకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టరుకు మహిళా పోలీస్ వరలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ శారద డిగ్రీ కాలేజీలో

ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థి విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ డి.మార్కా రెడ్డి, కరస్పాండెంట్ పి. నాగార్జున రెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారు కళాశాల ప్రిన్సిపాల్ డి. జయప్రద కళాశాల లెక్చరర్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కా రెడ్డి మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో బాగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని అన్నారు. పి.నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు దూర ప్రాంతాలకు పోయి చదువుకొనేదానికి అర్హత లేక మధ్యలోనే చదువు ఆపడం జరిగేదని ప్రజల అవసరాలను గుర్తించి 1972లో శ్రీ దేశాయి మర్కారెడ్డి శేషారెడ్డి స్మారక జూనియర్ కళాశాల స్థాపించి ఇంటర్ విద్యార్థులకు మంచి అవకాశం కల్పించడం జరిగిందని ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ గవర్నర్గా పనిచేస్తున్న అప్పటి చీఫ్ జస్టిస్ ఓబుల్ రెడ్డి పోరుమామిళ్ల గ్రామవాసి మా తాతగారు 1978లో గవర్నమెంట్‌లో కళాశాలలో విలీనం చేయడం జరిగిందని ఆ తర్వాత 1992లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయుటకు అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ వి శివరామకృష్ణ రావు తీసుకురావడం సైన్స్ గ్రూపులకు మూడు లక్షలు డొనేషన్ కట్టుటకు మా పెద్దనాన్న పెద్ద శేషారెడ్డి ఇవ్వడం జరిగిందని డిగ్రీ కళాశాలకు 42 ఎకరాలు స్థలాన్ని మా తల్లిగారు పి కృష్ణమ్మ ఇప్పించడం జరిగింది అని ఆ తర్వాత 1992లో విద్యార్థుల అవసరాన్ని బట్టి కృష్ణ శారద జూనియర్ కళాశాల స్థాపించడం జరిగిందని తర్వాత 1994లో కృష్ణశారద డిగ్రీ కళాశాలను తీసుకురావడం జరిగింది అని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లేని కోర్సులను తీసుకురావడం జరిగిందని ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు మా కళాశాలలో చదివి ఎంతోమంది దేశ విదేశాల్లోనూ దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ మంచి ఉద్యోగాలు చేస్తున్నారని చాలామందికి ఉచిత విద్యను హాస్టల్ వసతిని కల్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వెయ్యడం జరిగిందని విద్యను వ్యాపారంగా చేస్తున్న ఈ కాలంలో మా కుటుంబం మొదటి నుంచి ఈ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు మంచి అవకాశాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గత సెమిస్టర్ పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ప్రిన్సిపల్ జయప్రద తెలిపారు. ఆ తర్వాత సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

పరిహారం ఇవ్వరు-పరిష్కారం చూపరు

నరకం చూస్తున్న యురేనియం ప్రరిసర ప్రాంత ప్రజలు

విశాలాంధ్ర – వేముల : యురేనియం ప్రాంత ప్రజల సమస్యలు తీరేలా లేవు యురేనియం వ్యర్థాలు నిలువ చేసేందుకు కే కే కొట్టాల గ్రామ సమీపంలో టైలింగ్ పాండ్ ఏర్పాటు చేసారు అయితే యురేనియం వల్ల ఏర్పడే రేడియేషన్, టైలింగ్ పాండ్‌లో నిలువ చేసిన వ్యర్థాలతో యురేనియం పరిసర ప్రాంతాలలో త్రాగు నీరు సాగు నీరు అన్ని కలుషితం అయ్యి పంటపొలాలను బీడులుగా మారినా కూడా యురేనియం సంస్థకి చిమ కుట్టినట్లుగా కుడా లేదు. యురేనియం సంస్థ కనీస వసతులు కుడా కల్పించలేదు కే కే కొట్టాల గ్రామంలో ఉన్న టైలింగ్ పాండ్ వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం అని కేకే కొట్టాల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేకే కొట్టాల లో125 ఇండ్లు ఉన్నాయి500 మంది జనాభా 475 ఎకరాల సాగుభూమి ఉన్నది అని యురేనియం సంస్థ మా గ్రామాన్ని వారు తీసుకుని పరిహారం చెల్లిచి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల మిద 2016 నుండి పరిష్కారం కోసం ఆందోళనల బాట పట్టినారు ఆందోళనలకు అప్పటిలో యాజమాన్యం దిగి వచ్చింది సమస్యల పరిష్కారం కోసం అప్పటి సి యండి కేకే కొట్టాల లో పర్యటించి టైలింగ్ పాండ్ వల్ల ఎలాంటి కలుషితం కాలేదు అని నిర్ధారించారు. అయితే టైలింగ్ పాండ్ వల్ల కొంతమంది వ్యవసాయం చేయ కుండా భూములను వదిలేసారు. నిత్యం వ్యర్థాలకు చెందిన పైపు లు లికేజి అవ్వడంవల్ల చాల సమస్యలు పడుతున్నారు. టైలింగ్ పాండ్ లో ఉన్న వ్యర్థాలు గాలులు అధికంగా వీచినపుడు పొడి రూపంలో కేకే కొట్టాల గ్రామము అంతా పొడితో నిండి పోతున్నది కేకే కొట్టాల గ్రామంలో ఇప్పటికే అందరూ అనారోగ్య లతో ఇబ్బంది పడు తున్నారు. ముఖ్యంగా స్త్రీలలో గర్భస్రావం శరీరం మీద గడ్డలు క్యాన్సర్ లాంటి వ్యాధులు అధికం అయ్యాయి. అయినా కుడా యురేనియం సంస్థలో చలనంలేదు. ఇప్పటికి అయినా సంస్థ వారు కేకే కొట్టాల గ్రామని పంట పొలాలను తీసుకుని పరిహారంతో పాటు పునరావాసం కల్పించి అర్హులు అయిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నారు. ఎంత పోరాడినా పరిహారం ఇవ్వరు పరిష్కారం చూపి గ్రామం స్మశానం కాకముందే యురేనియం సంస్థ వారు చర్యలు చేపట్టాలి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విసి, రిజిస్ట్రార్‌లను ఉద్యోగాల నుండి తొలగించాలి

వైవియు ప్రతిష్టను దిగజారుస్తున్న ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర-కడప రూరల్ : యోగివేమన విశ్వవిద్యాలయంలో లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి పదవులు ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు సిఫార్సు చేయటం ఏమిటని కామాంధు లకు పదవులు కట్టబెట్టి విశ్వ విద్యాల య ప్రతిష్ట నుండి దిగదారు స్తున్నారని భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు, అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం వై వియు ప్రధాన గేట్ ఎదుట కామాంధులను పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి విసి గా లైంగిక వేధింపులకు పాల్పడిన ఆచార్య కే కృష్ణారెడ్డిని నియమించటాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు విద్యార్థి సంఘాలు ఒకవైపున ఆందోళన చేపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని తీవ్రంగా విమర్శించారు. కే కృష్ణారెడ్డి గతంలో అవినీతి అక్రమాలకు అరాచకాలకు పాల్పడ్డారని అటువంటి వారికే ఉన్నత పదవులు కట్టబెట్టడం సిగ్గుచేటు అన్నారు. మరో వైపు గతంలో లైంగిక వేధింపులకు పాల్పడినట్లు అతనిపైన చర్యలు తీసుకున్నట్లు ఎటువంటి పదవులు ఇవ్వకూడదని విచారణ కమిటీ నివేదిక ఇచ్చినా ప్రజాప్రతినిధులు సిఫార్సు చేశారని ఆచార్య తప్పెట రామ ప్రసాదరెడ్డిని రిజిస్టర్ గా నియమించడం పనికిమాలిన చర్య అని వారు తీవ్రంగా విమర్శించారు. విశ్వవిద్యాలయాలలో గత ప్రభుత్వ రాజకీయం జోక్యం ఎక్కువైందని అధికార పార్టీ వారు చెబుతూనే కామాంధులకు లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని సిఫారసు చేయడం అంటే విశ్వవిద్యాల యాల ప్రతిష్ట దెబ్బ తీయటముతో పాటు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నాశనం చేయడమే పనిగా ప్రజా ప్రతినిధులు కంకణం కట్టుకున్నట్లు ఉన్నారన్నారు. ఇన్చార్జ్ విసి కృష్ణారెడ్డి, ఇంచార్జ్ రిజిస్ట్రార్ రాంప్రసాద్ రెడ్డి ఇద్దరూ గతంలో వైసిపికి విధేయులుగా ఉండి పదవులు అనుభవిం చారన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ప్రజా ప్రతినిధుల తీరు మారకుండా వైసిపి విధేయులకే పదవులు కట్టబెట్టటం ఏమిటని వారు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు అరాచకాలపై విచారణ జరిపినా వారికి అండగా ఉంటారని రిజిస్ట్రార్ గా తప్పేట రాంప్రసాద్ రెడ్డిని నియమించారన్నారు. కంచే చేను మేసిన చందంగా కామాంధులకు ఉన్నత పదవులు కట్టబెడితే విశ్వవిద్యాల యాలలో విద్యార్థినీలకు రక్షణ ఏ విధంగా కల్పిస్తారో చెప్పాలన్నారు విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి కామాంధులు ఉండటం వలన నైతిక విలువలు దెబ్బతిని విద్యార్థినీలకు రక్షణ ఉండదన్నారు లైంగిక వేధింపులు అనేది క్షమించరాని నేరమని వారికి చట్టపరమైన శిక్ష విధించాలన్నారు. తక్షణ మే వారిని పదవుల నుండే కాకుండా పూర్తిగా ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర నాయకులు గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

జగన్ సొంత ఇలాఖాలో వైసీపీకి షాక్

- పార్టీకి చైర్మన్ గుడ్‌బై
- కాషాయం గూటికి హర్షవర్దన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుంట్ల పురపాలిక చైర్మన్‌గా కొనసాగుతున్న వైసీపీకి చెందిన మూలె హర్షవర్ధన్‌రెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ మేరకు రాజీనామా లేఖను శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించారు. మాజీ ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పెదనాన్న మాజీ మంత్రి ఎంవి మైసూరారెడ్డి కుమారుడైన హర్షవర్ధన్‌రెడ్డి నిన్నమొన్నటి వరకు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. అయితే ఇటీవలి కాలంలో పార్టీకి సంబంధించిన కార్యక్రమాలలో తనకు ప్రాధాన్యత లభించలేదన్న అలకతో ఉన్న హర్షవర్ధన్‌రెడ్డి తుదకు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో ఈ హఠాత్ పరిణామంతో వైసీపీ శ్రేణుల్లో గందర గోళం నెలకొంది. చైర్మన్ రాజీనామావెనుక తండ్రి మైసూరా రెడ్డి సూచనలు ఏమైనా ఉన్నాయా అన్న ప్రశ్న చాలా మందిలో ఉదయిస్తోంది. ఇదిలా ఉండగా హర్షవర్ధన్ రెడ్డి త్వరలో బీజేపీలో చేరబోతున్నట్లు వార్తలువినిపిస్తున్నాయి.

దేశ సంస్కృతిని ప్రతిబింబించేదే నృత్యం

విశాలాంధ్ర-రాజంపేట: భారతదేశ సంస్కృతిని ప్రతిబిం బించేదే శాస్త్రీయ నృత్యమని ప్రముఖ నృత్యకారుడు పెనిగలపాటి శివ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నూనె వారి పల్లెలోని శివ డాన్స్ అకాడమీ నందు శాస్త్రీయ నృత్య కళాకారులచే గజ్జ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాస్టర్ మాట్లాడుతూ నటరాజు దీవెనలు కోరుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహించే కార్యక్రమమే గజ్జ పూజ అని అన్నారు. ఈ కార్యక్రమం తన అకాడమీలో ప్రతి ఏటా దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని నిర్వహించడం జరుగుతుందని, మరలా మార్చి, ఏప్రిల్ మాసాలలో వచ్చే వసంత నవరాత్రి సందర్భంగా చేయడం జరుగుతుందని వివరించారు. దీనివలన విద్యార్థులలో సంస్కృతి సంప్రదా యాల పట్ల భక్తిశ్రద్ధలు పెరుగుతాయని తెలియజేశారు.

పార్వతీదేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆల యంలో శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా 2 వరోజు శు క్రవారం పార్వతి దేవి అలంకా రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం, నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకు మార్చన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహ స్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. నేడు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3 వ రోజు శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్ తెలిపారు.

కూర్మావతారం అలంకారంలో శ్రీవారు

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీవారి ఆలయంలో శు క్రవారం స్వామివారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు స్వామి వారికి వ్రెన్నపూస లక్ష్మి కాంతమ్మ, విజయవర్ధన్‌రెడ్డి దంపతులు అలాగే జయవీణ అక్కులుగారి జగన్ మోహన్‌రెడ్డి దంపతులు .ప్రధాన అర్చకస్వాములు ప్రసాద్ శర్మ, పైడిపాళం హరి ప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి అష్టోత్తర శత నామాలి పంచామృత అభిషేకం పూజలు నిర్వహిం చారు. సాయంత్రం శ్రీవారు కూర్మావతా రంలో భక్తులకు దర్శన మిచ్చారు. నిర్వ హన జరిగింది అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాటం ఆకట్టుకుంది. అలాగే కొత్తూరు చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు శుక్రవారం గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

పులివెందులలో: పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆల యములో శుక్రవారం అమ్మ వారు మీనాక్షి దేవి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో రోజు కొనసాగిన ఈ ఉత్సవాలలో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు సకల మహేంద్ర ఆవోప అధ్యక్షుడు దినేష్ సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్ మిట్ట కరుణాకర్ మిట్ట శ్రీహరి మేడ హరి మాజీ జిల్లా యువజన సంఘ అధ్యక్షుడు పబ్బతి రాము కాంబోజి గంగాధర మిట్ట రామ్మోహన్ రావు,పెనుజూరు నాగభూషణం దుద్దకుంట నాగభూషణం మేడా రమణయ్య వాసవి కాలనీ వినోద్ సోము తదితరులు పాల్గొన్నారు.

రీజనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రామ గిడ్డయ్య

విశాలాంధ్ర -కడప : వైద్య ,ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్- 4 కడప రీజనల్ డైరెక్టర్ గా డాక్టర్ రామ గిడ్డయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖపట్నం రీజనల్ డైరెక్టర్ గా పనిచేస్తూ బదిలీపై కడప ఆర్డీ గా వచ్చారు. బాధ్యతలు పెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చెప్తామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే లా వైద్య అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసేలా కృషి చేస్తామన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీకి శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ భక్త వత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లు బత్తినయ్య, వనిష, రవికుమార్, రీజనల్ డైరెక్టర్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీకేదిన్నె ఎంపీడీవోగా కుళాయిబాబు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : చింత కొమ్మదిన్నె మండలం ఎంపీడీవోగా పీఎం కుళాయి బాబు శుక్రవారం బాధ్య తలు చేపట్టారు. ఈయన గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి సాధా రణ బదిలీల్లో భాగంగా చింత కొమ్మ దిన్నె మండలానికి నియమితుల య్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలకు అన్నివేళలా అందుబాటు లో ఉండి అందరి సహకా రంతో సమ స్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు.

ఎంపీడీవోగా సుజాతమ్మ

విశాలాంధ్ర-నందలూరు: మండల నూతన యం. పి. డి. ఓ.గా జె. సుజా తమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అట్లూరు మండలము నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా నందలూరు మండలము నందు జాయిన్ కావడం జరిగినది. అదేవిధంగా ఇక్కడ పనిచేస్తు న్న ఎంపీడీవో సౌభాగ్యమ్మ తిరుపతి జిల్లాలోని ఏర్పేడుకు బదిలీపై వెళ్లారు.

లింగాల ఎంపీడీవోగా శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-లింగాల: లింగాల ఎంపీడీ వోగా శ్రీని వాసరెడ్డి శుక్రవారం బాధ్య తలు స్వీకరిం చారు. ఈయన గాలివీడు నుంచి లింగాల మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: కడుపు నొప్పి తాగలేక ఆసుపత్రికి వచ్చిన రాయ చోటి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన శంకరమ్మ (45) అనే మహిళకు శుక్రవారం ఇక్కడి వైద్య బృందం చస్త్ర చికిత్స చేసి కణతిని తొలగించారు. శంకరమ్మ అనే మహిళ రక్తహీనత, కడుపునొప్పితో బాధపడు తూ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. వైద్యులు ఆమెకు వైద్య పరీక్ష లు చేసి కడుపులో గడ్డ ఉందని గుర్తిం చారు. వైద్య బృందం వెంటనే శాస్త్ర చికిత్స చేసి దాదాపు నాలుగు కేజీల గడ్డను తొలగించి వెలికితీశారు. శంకరమ్మ కుటుంబ సభ్యులు ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మహేశ్వరరాజు, డాక్టర్ వెంకటశివ, డాక్టర్‌అనిల్, పాల్గొన్నారు.